క్లుప్తంగా

నేడు ఊళ్లపాలెంలో 'పల్లె పల్లెకు సురేష్ అన్న సిద్ధం'

సింగరాయకొండ(మర్రిపూడి): సింగరాయకొండ మండలం ఊళ్లపాలెం గ్రామ పంచాయతీలో బుధవారం ఉదయం 8 గంటలకు పల్లె పల్లెకు సురేష్ అన్న సిద్ధం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు సామంతుల రవికుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులను మంత్రి ప్రారంభిస్తారని తెలిపారు.ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చేయాలని కోరారు.

పల్స్ పోలియో నూరు శాతం పూర్తి చేయాలి



సింగరాయకొండ : మాట్లాడుతున్న డాక్టర్ వంశీధర్

సింగరాయకొండ(మర్రిపూడి): మండలంలో మార్చి 3వ తేదీ నుంచి ప్రారంభమయ్యే పల్స్ పోలియో లక్ష్యాన్ని నూరు శాతం సాధించాలని వైద్యాధికారి డాక్టర్ ఎల్.వంశీధర్ సూచించారు. సింగరాయకొండ పీహెచ్‌సీ మంగళవారం పల్స్ పోలియోపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ వంశీధర్ మాట్లాడుతూ మండలంలో ఐదేళ్లలోపు చిన్నారులు 4,639 మంది ఉన్నారని, వీరందరికి పోలియో చుక్కలు వేయాలన్నారు. డాక్టర్ జె.శ్రీధర్, వైద్య, ఆరోగ్య సిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవస్థాన భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు



నెల్లూరురోడ్డులోని ఆలయ భూముల్లో చేపట్టిన అక్రమ కట్టడాలు

పామూరు: దేవస్థాన భూములు ఆక్రమించిన వారిపై కేసు నమోదుకు సిఫార్సు చేస్తామని మదన వేణుగోపాలస్వామి దేవస్థాన చైర్మన్ గుర్రం వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక నెల్లూరురోడ్డులో ఉన్న మదన వేణుగోపాలస్వామి, వల్లీసమేత భుజంగేశ్వరస్వామి ఆలయాలకు చెందిన సర్వేనంబర్ 441/1,2,3,లలో, 442/1,2,3 లలోని మొత్తం 15.37 ఎకరాల భూమి ఉంది. కాగా కొందరు అక్రమంగా రాత్రివేళల్లో నిర్మాణాలు చేపట్టి ఆలయ భూములను ఆక్రమిస్తున్నారు. మంగళవారం కొన్ని ఆక్రమణలను తొలగించారు. ఎవ్వరైనా దేవస్థాన భూముల్లో కట్టడాలు చేపడితే కూల్చివేస్తామని, వారిపై కేసు నమోదుకు సిఫార్సు చేస్తామని చైర్మన్ గుర్రం వెంకటేశ్వర్లు తెలిపారు.

రూ.25 వేల ఆర్థికసాయం



టిఫెన్ బండిని ప్రారంభిస్తున్న ఇస్కాన్ కేంద్ర కమిటీ సభ్యుడు గుత్తి శ్రీధర్

కనిగిరి రూరల్: ఆర్థిక, అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న పట్టణంలోని చిన్ని నారాయణ కుటుంబం జీవనోపాధికి ఇస్కాన్ కేంద్ర కమిటీ సభ్యుడు, మానవతా సంస్థ అధ్యక్షుడు గుత్తి శ్రీధర్ మంగళవారం రూ.25వేలు అందచేశారు. ఈ సందర్భంగా మానవ సేవయే మాధవ సేవా అన్న ఉన్నత దృక్పథంతో పేద వర్గాలకు తమ వంతు సాయం అందేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెంట్ డాక్టర్ సంగు సుబ్బారెడ్డి మాట్లాడుతూ పేదవారికి చేయూత నందించడంలో ఇస్కాన్, మానవతా, మదర్ థెరిస్సా సంస్థలు చేపడుతున్న సేవాహిత కార్యక్రమాలను కొనియాడారు. మానవతా సంస్థ చైర్మన్ సోమిశెట్టి శ్రీనివాసులు, మాంటిస్సోరి పిచ్చిరెడ్డి, విజేతల విద్యా సంస్థల అధినేత పసుపులేటి అరుణోదర్, మదర్‌థెరిస్సా సేవా సమితి అధ్యక్షుడు ఎస్‌ఎన్ రసూల్, వాగిచర్ల వెంకటేశ్వర్లు, డాక్టర్ పచ్చవ శేఖర్, ద్రోణాదుల చెంచులు, తాళ్లూరు వెంకటేశ్వర్లు, బొట్టు శ్రీను, అచ్యుత వెంకటేశ్వర్లు, గురవయ్య, సూరే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో ధీమా



డీజీపేటలో మెడికల్ కిట్లు అందజేస్తున్న ఎంపీడీఓ



మాట్లాడుతున్న ఎంపీడీఓ ప్రమీలరాణి

సీఎస్‌పురం(పామూరు): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష పేదల ఆరోగ్యానికి ధీమానిస్తోందని ఎంపీడీఓ జి.క్రిష్టయ్య అన్నారు. మండలంలోని డీజీపేట సచివాలయ ప్రాంగణంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాల నిర్వహణతో కార్పొరేట్ వైద్యసేవలను పేదలకు అందుబాటులోకి వచ్చాయన్నారు. ప్రతి ఇంట సంపూర్ణ ఆరోగ్యం నెలకొనాలనే లక్ష్యసాధన దిశగానే ప్రభుత్వం ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు రెండో విడత కూడా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ దర్భంగా డాక్టర్ మహేష్, డాక్టర్ హోమద్యుతి, డాక్టర్ గద్దే హేమసుధలు 577 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఎంపీడీఓ, డాక్టర్లు, స్థానిక నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. సర్పంచ్ ఊటుకూరి సుదర్శన్, మితికాల గురవయ్య, పీఎస్ రమణానాయక్, సీహెచ్ఓ ఆవుల మురళి, వాడా లక్ష్మిరెడ్డి, ఎంఎల్‌హెచ్‌పీ కె.సంపత్, పందిటి రాజేశ్వరి, గోదాసు జయరాములు, ఇర్లా వెంకట కొండయ్య, సచివాలయ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: ప్రజా ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ ధ్యేయం సర్పంచ్ గుంటూరి వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని యడవల్లి సచివాలయంలో జగనన్న ఆరోగ్య ఆరోగ్య సురక్ష రెండో విడత వైద్య శిబిరం నిర్వహించారు. సర్పంచ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష పథకం పేదల పాలిట వరమన్నారు. అనంతరం జరిగిన వైద్య శిబిరంలో వైద్యులు అబ్దుల్ కలాం, స్వప్న, నిస్సార్ బేగం, పి.సోమశేఖర్ 405 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. అలాగే 35 మందికి కళ్లజోళ్లు అందచేశారు. ఏఓ ఫ్రాన్సిస్‌బాబు, పంచాయతీ కార్యదర్శి జి.శ్రీనివాసులు, సూపర్‌వైజర్లు కళ్యాణి, భాస్కర్, ఎస్‌కే జిలానీ, రమణమ్మ, వైద్య సిబ్బంది బి.లక్ష్మీ, ఫయాస్, పీఎండీఓ బి.శ్రీనివాసులు, ఆశా కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

కందుకూరు రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం లాంటిదని ఎంపీడీఓ ప్రమీలరాణి అన్నారు. మండలంలోని కొండికందుకూరు సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడుతూ ఇతర ప్రాంతాలకు వెళ్లలేని రోగులకు వైద్యసేవలు అందుబాటులోకి తెచ్చిన ఘనత సీఎం జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఈఓపీఆర్డీ చంద్రసేన్, వైద్యులు రాకేష్, సుగుణ కుమారి, తులసీరామ్, మురళీకృష్ణరెడ్డి, కార్యదర్శి రషీద్, స్వప్న, రాంబాబు, సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



యడవల్లి శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది

బడుగుల సంక్షేమానికి కృషి



మాట్లాడుతున్న మంత్రి సురేష్



కార్యక్రమంలో పాల్గొన్న పాస్టర్లు, విశ్వాసులు

సింగరాయకొండ(మర్రిపూడి): బడుగుల సంక్షేమానికి కృషి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. సింగరాయకొండ మండల కేంద్రంలోని తెలుగు బాప్టిస్టు టౌన్ చర్చిలో మంగళవారం రాత్రి నిర్వహించిన ఐక్యప్రార్థన సహవాస కూడిక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ.. దేవుడి సూచనతో జగనన్న ఆదేశించాడని, తాను కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమితునయ్యానని అన్నారు. ప్రస్తుతం సింగరాయకొండలో తాత్కాలిక గృహంలో ఉంటున్నానని త్వరలో శాశ్వత గృహం నిర్మించుకుని నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండటమే నా నైజమని, సమస్యలపై ఎప్పుడైనా తనను కలుసుకోవచ్చని తెలిపారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన ఐఆర్ఎస్ ఉద్యోగాన్ని వదిలి ప్రజా సేవ చేసే లక్ష్యంతో తాను రాజకీయాల్లోకి వచ్చానని వివరించారు. మాదిగల శ్మశాన వాటిక అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని, నిరుపేదలైన పాస్టర్లకు కాలనీ నిర్మాణానికి కూడా సహకరిస్తానని హామీ ఇచ్చారు. తాను జగనన్న లాగా ఇచ్చిన మాట నిలబెట్టుకునే వ్యక్తినని అంతే తప్ప ఎన్నికల వేళ హామీలిచ్చి వెళ్లిపోయే మనస్తత్వం కాదన్నారు. శిథిలావస్థకు చేరిన చర్చిల పునరుద్ధరణకు కృషి చేస్తానని రాబోయే ఎన్నికలలో తన గెలుపునకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పాస్టర్లు మంత్రి సురేష్‌ను ఘనంగా సత్కరించారు. ఇన్‌కంటాక్స్ అసిస్టెంట్ కమిషనర్ కె.సెల్వన్‌రాజు, పాస్టర్లు ఎం.సైమన్‌బాబు, టీచర్ విజయానంద్, ఎం.జాన్సన్, రామయ్య, నరసయ్య, భరత్, తిమోతి, వెస్లీ, అశోక్, కోటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి శీలం రాము, షేక్ పటేల్, షేక్ సలీంబాషా, షేక్ సుల్తాన్, షేక్ కరీం, పాస్టర్లు, విశ్వాసులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ సిబ్బందిపై ఆగ్రహం



వలేటివారిపాలెంలో సామాజిక తనిఖీ ప్రజా వేదిక



టంగుటూరులో ప్రజా వేదిక నిర్వహిస్తున్న అధికారులు

వలేటివారిపాలెం: ఉపాధి హామీ సిబ్బందిపై పనులకు సంబంధించి కొలతల్లో తేడాలు రావడంతో ఉపాధి హామీ సిబ్బందిపై పీడీ వెంకట్రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక వలేటివారిపాలెంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ వేదిక మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మండలంలో కొలతల్లోనూ తేడాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. మండలంలోని పోకూరు అంకభూపాలపురం, పోలినేనిచెరువు, చుండి, ఎక్కువగా తేడాలు ఉన్నాయని ఆడిట్ బృందం తెలియజేసింది. పనికి సంబంధించిన బోర్డులు ఎలా మాయం అవుతున్నాయని ఫీల్డ్ అసిస్టెంట్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వలంటీర్లకు వారానికి మూడు రోజులు మాత్రమే పని కల్పించాలని తెలిపారు. పలు గ్రామాల్లో హాజరు వేయకుండా తర్వాత హాజరు వేసుకొని కూలి చెల్లిస్తున్నారని, అలాంటి ఫీల్డ్ అసిస్టెంట్లను ఉద్యోగం నుంచి తొలగిస్తామని హెచ్చరించారు. 2022–23 సంవత్సరానికి ఈ మండలానికి రూ.9,49,49,498 కూలీలు చెల్లించినట్లు ఆయన చెప్పుకొచ్చారు. ఈ మండలంలోని 21 పంచాయతీల్లోని ఫీల్డ్ అసిస్టెంట్ల దగ్గర నుంచి రూ.1,31,704 రికవరీ చేయనునట్లు తెలిపారు. చుండి గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ వినయ్‌కుమార్ ఆడిట్ హాజరు కాకపోవడంతో సస్పెండ్ చేశారు. కార్యక్రమంలో క్వాలిటీ కంట్రోల్ ఈఈ వేణుగోపాల్, అంబుడ్స్ పర్సన్ వెంకటరెడ్డి, ఎస్టీఎం సత్యనారయణ, డీవీఓ వీరాస్వామి, ఎంపీడీఓ రషీక్‌అహ్మద్, ఎంపీపీ మౌనిక, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శిరీష, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

టంగుటూరులో సామాజిత తనిఖీ ప్రజా వేదిక

టంగుటూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం 15వ విడత సామాజిత తనిఖీ ప్రజా వేదికను డ్వామా పీడీ శీనారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. తనిఖీలో వెల్లడించిన అభియోగాలను ప్రజా వేదికలో సోషల్ ఆడిట్ బృంద సభ్యులు చదివి వినిపించారు. అభియోగాలు మోపబడిన వ్యక్తులకు డ్వామా పీడీ ఆదేశాల మేరకు నోటీసులు జారీ చేశారు. వ్యక్తిగత విచారణ చేపట్టి సుమారు రూ.1.50 లక్షలు రికవరీ చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి ఝాన్సీ, ఏపీడీ వెంకటస్వామి, షోషల్ ఆడిట్ ఎస్ఆర్‌ఓ సుబ్బారావు, ఎంపీపీ పటాపంజుల కోటే శ్వరమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డ్వామా పీడీ శీనారెడ్డి

ఉపాధి హామీ పనులు సక్రమంగా నిర్వహించాలి

జరుగుమల్లి: ఉపాధి హామీ పథకం పనుల్లో అవకతవకలు లేకుండా చూడాలని డ్వామా పీడీ శీనారెడ్డి సూచించారు. జరుగుమల్లి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సామాజిక తనిఖీ ప్రజా వేదిక మంగళవారం నిర్వహించారు. మండలంలోని 20 పంచాయతీల్లో 2022–23 ఏడాదిలో చేపట్టిన ఉపాధి హామీ పనులను 10 రోజులుగా సామాజిక తనిఖీ బృందం తనిఖీ చేసినట్లు తెలిపారు. పండ్ల తోటల పెంపకం, నీటి నిల్వ కుంటలు, కుంటల పూడికతీత పనులు, పైడు కాలువ నిర్మాణాలు, ప్రభుత్వ భవనాల నిర్మాణాల కూలి పనుల వివరాలు ప్రజా వేదికలో చదివి వినిపించారు. ఒక్కో గ్రామం క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి, సామాజిక తనిఖీ బృందం డ్వామా పీడీకి వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ బెల్లం నిర్మల సత్యన్నారాయణ, విజిలెన్స్ అధికారి ఝాన్సీ, ఎంపీడీఓ కె.జలజాక్షి, ఏపీఎంలు వెంకటస్వామి, కొక్కిలిగడ్డ నాగరాజు, ఎస్ఆర్‌పీ నాగార్జున, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఇంటా సంక్షేమ వెలుగులు



కోడిగుంపలలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పామూరు: రాష్ట్రంలోని ప్రతి పేద ఇంట్లో వెలుగులు నింపి వారికి ఆర్థిక భరోసా కల్పించేందుకే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నారని వైఎస్సార్ సీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు అంబటి కొండారెడ్డి అన్నారు. మండలంలోని కట్టకిందపల్లె, మోపాడు కొండారెడ్డిపల్లె, కోడిగుంపల గ్రామాల్లో మంగళవారం రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు వచ్చే ఎన్నికల్లో డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. నాడు ప్రజాసంకల్ప పాదయాత్రలో ఇచ్చిన హామీలు, మేనిఫెస్టోలో పెట్టిన హామీలతో పాటు ఇవ్వని హామీలను సైతం అమలు చేసి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతిగా నిలిచారన్నారు. విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చారన్నారు. మండల బూత్ కమిటీ అధ్యక్షుడు గట్లా విజయభాస్కర్‌రెడ్డి, అంబటి కొండరెడ్డి, పోలినేని శ్రీనివాసులు, దారపనేని కొండబాబు, కొప్పల్లి నాగరాజు, చీమలదిన్నె రమణయ్య, మన్నం మాధవ, బ్యాంగి వెంకటేశ్వర్లు, భీమవరపు కొండయ్య, మాజీ ఎంపీటీసీ భీమవరపు మాల్యాద్రి, కంచర్ల మహేష్, మక్కా అనిల్‌కుమార్‌యాదవ్, తొలుచూరి మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ డాక్టర్‌తో ఉత్తమ వైద్య సేవలు



తూమాడులో వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ కావ్యశ్రీ

జరుగుమల్లి: ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా ఇంటి వద్దే ఉత్తమ వైద్య సేవలు అందిస్తున్నట్లు జరుగుమల్లి పీహెచసీ డాక్టర్ పి.కావ్యశ్రీ పేర్కొన్నారు. మండల పరిధిలోని తూమాడు గ్రామంలో మంగళవారం 109 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది చంద్రశేఖర్, అనూష, బారతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: ఇంటింటికీ ఫ్యామిలీ డాక్టర్ వైద్య సేవలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ఆయోషా అన్నారు. మంగళవారం నందనవనం హెల్త్ క్లీనిక్ పరిధిలో వీరరాంపురంలో ఇంటింటికి ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం నిర్వహించారు. ముందుగా ఇంటింటికీ తిరిగి దీర్ఘకాలిక వైద్యులతో బాధపడుతున్న వారికి పరీక్షలు చేసి మందులు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన వైద్య క్యాంపులో గర్భిణులు, బాలింతలకు సుగర్, బీపీ పరీక్షలు చేశారు. కార్యక్రమంలో 88 మందికి వివిధ వ్యాధులకు పరీక్షలు చేసిట్లు వైద్యులు తెలిపారు.



వీరరాంపురంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ ఆయోషా

29న రాజగోపుర కలశ ప్రతిష్ట



ప్రతిష్టకు సిద్ధం చేసిన నూతన ధ్వజస్తంభం



టీటీడీ వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

కందుకూరు: పట్టణంలోని పురాతన స్కంధపురి జనార్ధనస్వామి దేవస్థానంలో నూతనంగా నిర్మించిన రాజగోపుర కలశ ప్రతిష్టా మహోత్సవం, ధ్వజ స్తంభ ప్రతిష్టా ఉత్సవం గురువారం జరుగుతుందని ఆలయ ఈఓ బైరాగిచౌదరి తెలిపారు. దీనిలో భాగంగా టీటీడీ వేదపండితులు వేదాంతం విష్ణు భట్టాచార్యులు, శ్రీధర్‌స్వామి ఆధ్వర్యంలో వేడుకలకు అంకురార్పణ చేసి, ప్రతిష్టా కార్యక్రమాలకు శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం పుణ్యాహవచనం, పంచగవ్యారాధన, రక్షాబంధనం, కల్మష హోమం, అక్షిన్మోచనం, పంచగవ్యాధివాసం కార్యక్రమాలు, రాత్రి పుణ్యావాహం, అగ్ని ప్రతిష్ట, కలవావాహన, కలశారాధన, ఉక్త హోమం వంటివి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ రావులకొల్లు బ్రహ్మానందం మాట్లాడుతూ రాజగోపురం, ధ్వజస్తంభ పునః ప్రతిష్టలో భాగంగా టీటీడీ వేదపండితులచే విశేష పూజలు నిర్వహిస్తున్నామన్నారు. అలాగే గురువారం ఉదయం 5 గంటల నుంచి ప్రత్యేక పూజలు ప్రారంభం అవుతాయని, ఆలయంలో సేవ చేసే వారు ముందుగా ఈఓని సంప్రదించాలని సూచించారు. ప్రతిష్టా ఉత్సవాలకు పట్టణంలోని ప్రతి ఒక్కరూ పాల్గొనాలని, వచ్చే భక్తులకు అన్నదానం ఉంటుందని వివరించారు. ఆలయ పూజార్లు శ్రీనివాసదీక్షితులు, అనంత దీక్షితులు, అనిల్‌కుమార్ స్వాములు పాల్గొన్నారు.

మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

లింగసముద్రం: అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై ఎం.బాజీబాబు చెప్పారు. మంగళవారం తెల్లవారుజామున మండలంలోని వీఆర్ కోట వద్ద ఉన్న మన్నేరు నుంచి ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం తెలియడంతో సిబ్బందితో వెళ్లి ఇసుక లోడుతో వెళుతున్న ట్రాక్టర్లపై దాడిచేసి పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించి డ్రైవర్లపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

కారు ఢీకొని వ్యక్తి మృతి



మృతి చెందిన దూదిపల్లి శివ

ఉలవపాడు: రోడ్డు మలుపు తిరుగుతున్న ద్విచక్రవాహనాన్ని కారు ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనదారుడు మృతి చెందాడు. ఈ సంఘటన జాతీయ రహదారిపై మన్నేటికోట అడ్డరోడ్డ వద్ద సోమవారం రాత్రి జరిగింది. వివరాలు..మన్నేటికోట గ్రామానికి చెంది దూదిపల్లి శివ (30) ఒంగోలు నుంచి స్వగ్రామమైన మన్నేటికోటకు వస్తుండగా మన్నేటికోట జంక్షన్ వద్ద మలుపు తిరుగుతున్న సమయంలో ఒంగోలు నుంచి నెల్లూరు వెళ్తున్న కారు ఢీకొట్టింది. ప్రమాదంలో తీవ్ర గాయాలైన శివను ఉలవపాడు సీహెచ్‌సీ వైద్యశాలకు 108లో తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కొండపిపై జెండా ఎగరేద్దాం



టంగుటూరులో మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌కు మద్దతు తెలుపుతున్న నాయకులు

టంగుటూరు: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను గెలిపించి కొండపిపై జెండా ఎగరేయాలని కొండపి ఏఎంసీ డైరెక్టర్ కొమ్ము సురేంద్ర అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ గెలుపు కోసం పార్టీ మండల అధ్యక్షుడు మల్లవరపు రాఘవరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం మంగవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొమ్ము సురేంద్ర మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారన్నారు. నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా కొండపి నియోజకవర్గంలో పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామని నాయకులు, కార్యకర్తలు తెలిపారు. వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ కార్యదర్శి కొమ్ము కోటేశ్వరరావు, జిల్లా వాణిజ్య విభాగం కార్యదర్శి పేరూరి కమలాకర్, మండల ఎస్సీ సెల్ కార్యదర్శి బొడ్డు రవీంద్ర, కసుకుర్తి వెంకటేశ్వర్లు, కసుకుర్తి నవీన్, ముస్లిం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కనిగిరి మున్సిపల్ కమిషనర్‌గా రంగారావు

కనిగిరి రూరల్: కనిగిరి మున్సిపల్ కమిషనర్ కె.డానియల్ జోసఫ్ బదిలీ అయ్యారు. గుడివాడ అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేస్తున్న టీవీ రంగరావును కనిగిరి కమిషనర్‌గా నియమించారు. కె. డానియల్ జోసఫ్ ఇటీవలే జరిగిన బదిలీల్లో భాగంగా కనిగిరి కమిషనర్‌గా నియమితులైన సంగతి విదితమే. అయితే తాజా ఉత్తర్వులతో తిరిగి ప్రొద్దుటూరు మున్సిపల్ రెవెన్యూ అధికారిగా వెళ్లారు.

ప్రభుత్వ పాలనలో వలంటీర్ల పాత్ర కీలకం



ఇమ్మడిచెరువులో వలంటీర్లను సన్మానిస్తున్న ఎంపీపీ రామన మహాలక్ష్మి

వెలిగండ్ల: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో వలంటీర్ల పాత్ర కీలకమైందని ఎంపీపీ రామన మహాలక్ష్మి అన్నారు. వలంటీర్లకు వందనంలో భాగంగా మండలంలోని ఇమ్మడిచెరువు సచివాలయం పరిధిలోని వలంటీర్లను సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మహాలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 50 ఇళ్లకు ఒక వలంటీర్‌ను నియమించారన్నారు. వలంటీర్లు నిబద్ధతతో పనిచేసి సంక్షేమ పథకాలను అర్హులకు అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. వారి ప్రతిభను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర అవార్డులను బహూకరించడంతో పాటు నగదు బహుమతి అందించింది. వలంటీర్లు ఇంకా మంచి ప్రతిభ కనబరిచి ప్రభుత్వాని మంచి పేరుతేవాలన్నారు. ఎంపీడీఓ రామచంద్రారావు, ఎంపీటీసీ సభ్యులు చిలకల వెంకటేశ్వరరెడ్డి, నాయకులు వై నాగూర్‌యాదవ్, టి.దేవసహాయం, యెలికె నారాయణ, పీఏసీఎస్ చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, మోటుపల్లి సర్పంచ్ గాలి తిరుపతిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి పరమేశ్వరి పాల్గొన్నారు.

Paper Publication (Substituted service) FORM NO.14 (See regulation 33(2))

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(DEPARTMENT OF FINANCIAL SERVICES, MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA)
31-31-21, Narayana Bhavanam, Saibaba Street, Daba Gardens, Visakhapatnam 530 020

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

R.P.No.182 of 2023 in OA No.1203 of 2018
Union Bank of India, Ravinuthala Branch, Prakasam District
Versus
Sri Vemula Venkata Narayana & others

To
(CD 1) Sri Vemula Venkata Narayana, S/o.Venkata Ramaiah, resident of Palampalli Village, Cheemakurthy Mandal, Prakasam District
(CD 2) Sri Sri Durga Cold Storage Pvt.Ltd., Rep.by its Managing Partner Mr Bhima Mohana Rao and partners Emani Kotireddy, Kallam Singareddy, and Pandranki Rambabu, situated at Uppugunduru Village, Nagulauppalapadu Mandal, Prakasam District-523186

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal Vishakhapatnam in OA/1203/2018 an amount of Rs.14,33,092/- (Rupees Fourteen Lakhs Thirty Three Thousand and Ninty Two Only) along with pendentelite and future interest (@ 10.50% per annum with half yearly rests w.e.f 08/11/2018 till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on 06/02/2024 at 10:30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay,
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount

Given under my hand and the seal of the Tribunal, on this date: 26/12/2023

(B.N.S.V.S.K.BANGARRAJU)
Recovery Officer